క్లుప్తంగా

బుద్ధుని బోధనలు అనుసరణీయం



వర్షావాస్‌లో పాల్గొన్న బీఎస్ఐ సభ్యులు

భైంసాటౌన్: బుద్ధుని బోధనలు అందరికీ అనుసరణీయమని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసాశాఖ అధ్యక్షుడు ప్రసంజిత్ హేమ్లే అన్నారు. పట్టణంలోని రాహుల్‌నగర్ మైత్రేయ బుద్ధవిహార్‌లో శనివారం వర్షావాస్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఏక్‌నాథ్, దిగంబర్, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

గంగనీళ్ల జాతరకు తరలిన భక్తులు



బాజాభజంత్రీలతో వెళ్తున్న భక్తులు

కుంటాల: దిలావర్‌పూర్ మండలం సాంగ్విలో నిర్వహించే గంగనీళ్ల జాతరకు కుంటాల మండలం నుంచి భక్తులు తరలివెళ్లారు. సాంగ్విలోని గోదావరినది జలాలతో అడెల్లి పోచమ్మ, కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి అమ్మవారి నగలను శుద్ధిచేస్తారు. ఆదివారం గోదావరి జలాలతో గ్రామదేవతలను అభిషేకం చేస్తారు.

పోస్టర్ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ సీఐ సంపత్‌కృష్ణ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో రక్తదానం అవసరం ఉందా.. సేవామార్గం సొసైటీని సంప్రదించండి అనే పోస్టర్‌ను ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రక్తదానం చేయడంతో నిండు ప్రాణం కాపాడవచ్చునని అన్నారు. ఎక్సైజ్ ఎస్సై రవికుమార్, సేవామార్గం సొసైటీ ఫౌండేషన్ సభ్యులు అభిలాష్‌గౌడ్, సాయికుమార్, అజయ్‌గౌడ్, నీరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకిసేవ



పాల్గొన్న ఆలయ చైర్మన్ శ్రీధర్

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దేవరకోట దేవస్థానంలో వేంకటేశ్వరస్వామివారి పల్లకి సేవను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల గోవిందా నామస్మరణతో మార్మోగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎస్సై సందీప్

తానూరు: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని బెల్‌తరోడా చెక్‌పోస్ట్ వద్ద శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలు తనిఖీ చేశాకే అనుమతించాలని సిబ్బందికి సూచించారు. అక్రమంగా మద్యం తీసుకువస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

పార్‌పెల్లి తండాలో వైద్యశిబిరం



వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పార్‌పెల్లి తండాలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యసిబ్బంది వైద్యపరీక్షలు చేశారు. పలువురి రక్త నమూనాలు సేకరించి వారికి మందులు అందజేశారు. పలువురు చిన్నారులకు టీకాలు వేశారు.



ఖానాపూర్: విశ్వహిందూ పరిషత్ మండపంలో..



లోకేశ్వరం మండలం ధర్మోర గ్రామంలో..



కుంటాల మండలం అందాకూర్‌లో..



లోకేశ్వరం: కన్కపూర్‌లో..



నిర్మల్‌టౌన్: దివ్యారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి



లక్ష్మణచాంద మండలం కనకాపూర్‌లో..



లోకేశ్వరం: పూజల్లో పాల్గొన్న స్వాములు



లక్ష్మణచాంద మండలం చామన్‌పెల్లిలో అమ్మవారి వేషధారణలో చిన్నారులు

దుర్గమ్మా సల్లంగ చూడు..

- అమ్మవారికి భక్తుల పూజలు
- మండపాల వద్ద అన్నదానం

లోకేశ్వరం/కుంటాల/లక్ష్మణచాంద/నిర్మల్‌టౌన్/సోన్/ఖానాపూర్/నర్సాపూర్(జి): జిల్లాలో శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా మండపాల వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాతకు భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆయాచోట్ల అమ్మవారిని భక్తులు, దీక్షాపరులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సల్లంగ చూడు తల్లి అని వేడుకున్నారు.

- సోన్ మండలం న్యూవెల్మల్, బొప్పారం, సంగంపేట్, కూచన్‌పెల్లి గ్రామాల్లోని దుర్గాదేవి మండపాల వద్ద కాంగ్రెస్ నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరిరావు కూతురు న్యాయవాది మాధురి పూజలు నిర్వహించారు. అమ్మవారికి చీరె, గాజులు సమర్పించారు. బొప్పారం గ్రామానికి చెందిన దుర్గామాత ఉత్సవ సమితి సభ్యులు మాధురిని సన్మానించారు. ఉప సర్పంచ్ గడ్డం స్వామి, నర్సారెడ్డి, లింగారెడ్డి, అమృత్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, గౌస్, భోజన్న పాల్గొన్నారు.
- లక్ష్మణచాంద మండలంలోని చామన్‌పెల్లిలో పలువురు చిన్నారులు అమ్మవారి వేషధారణలో ఆకట్టుకున్నారు. పార్‌పెల్లిలో దుర్గామాత సన్నిధానంలో ఐకేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మంత్రి ఐకేరెడ్డి తనయుడు గౌతమ్‌రెడ్డి-దివ్యారెడ్డి దంపతులు ఏర్పాటు చేశారు. దివ్యారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. పొట్టపెల్లి(కే) గ్రామంలోని దుర్గామాత ఆలయ ఆవరణలో నాగులు నవిత-భూమేష్ దంపతులు అన్నదానం చేపట్టారు.
- కుంటాల మండలం అందాకూర్‌లో యజ్ఞం నిర్వహించారు. కల్లూర్‌లో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని నందిగుండం దుర్గామాత అమ్మవారిని మంత్రి ఐకేరెడ్డి కోడలు అల్లోల దివ్యారెడ్డి దర్శించుకున్నారు. ఆమెను ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి సన్మానించారు.
- లోకేశ్వరం మండలంలోని గ్రామాల్లో జరిగిన హోమంలో వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, సర్పంచ్ శారద, స్వాములు పాల్గొన్నారు.
- ఖానాపూర్ పట్టణం, మండలంలోని గ్రామాల్లోని మండపాల్లో కుంకుమపూజలు జరిగాయి.
- నర్సాపూర్(జి)లోని దుర్గామాత మండపాల వద్ద అమ్మవారిని మంత్రి ఐకేరెడ్డి కోడలు దివ్యారెడ్డి శనివారం రాత్రి దర్శించుకున్నారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. బీఆర్‌ఎస్‌కు ఓటేసి ఐకేరెడ్డిని గెలిపించాలని కోరారు.

అమ్మవారికి బోనాలు

ఖానాపూర్: మండలంలోని బాదన్‌కుర్తి గ్రామంలోని దుర్గామాత మండపంలో శనివారం బోనాల మహోత్సవం నిర్వహించారు. గ్రామ వీధుల గుండా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మండపంలోని అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.



ఊరేగింపులో పాల్గొన్న జాన్సన్‌నాయక్



సోన్: బొప్పారంలో మాధురిని సన్మానిస్తున్న సభ్యులు

జాతరకు ముస్తాబు



వానల్‌పాడ్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం



ఎల్లమ్మ తల్లి విగ్రహం

- ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాట్లు పూర్తి
- ఏళ్లుగా కొనసాగుతున్న జాతర

భైంసారూరల్: దసరా సందర్భంగా మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం ముస్తాబైంది. భైంసా-నిర్మల్ జాతీయ రహదారి పక్కనే గుట్టపై ఆలయం నిర్మించారు. ప్రతీఏటా ఇక్కడ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దూరప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేసేవారు కూడా ఇక్కడికి వస్తుంటారు. ఇందుకోసం ఆలయంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. వందల ఏళ్లుగా గుట్టపై చెట్టుకింద బండరాయికి ఆనుకొని ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేసేవారు. దసరా సందర్భంగా జరిగే జాతరకు ఊరంతా ఉత్సవాల్లో పాల్గొనేవారు. ఈ ఉత్సవాలు జరుగుతున్నా అభివృద్ధిలో వెనుకబడిందని గుర్తించిన గ్రామస్తులు విరాళాలు సేకరించి ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక గుడి కట్టించారు.

ముళ్లపొదలు తొలగించాం



ఎల్లమ్మ తల్లి జాతరకు ఆలయం ముస్తాబైంది. పరిసరాల్లోని ముళ్లపొదలు తొలగించి ప్రత్యేక తాగునీటి సౌకర్యం కల్పించాం. గత రెండు రోజులుగా జాతర కోసం ఆటబొమ్మలు, మిఠాయిలు అమ్ముకునే వ్యాపారులు ఇక్కడికి వస్తున్నారు.

– రాంకుమార్, గ్రామస్తుడు

బతుకమ్మ సంబరాలు



తానూరు మండలం భోసి గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



కుంటాల: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



లోకేశ్వరం మండలం రాజూరలో..

తానూరు: మండలంలోని బెల్‌తరోడా, భోసి గ్రామాల్లో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాల్లో అంటూ ఆడిపాడారు. బెల్‌తరోడాలో జానపద కళాకారులు సుమన్ శివాణి హాజరై వారితో కలిసి ఆడారు. అనంతరం బతుకమ్మలను సటవాజీ వాగుకు తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. బెల్‌తరోడా సర్పంచ్ గోపా సాయినాథ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఉత్తం బాలేరావ్, సర్పంచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని రాజూర, లోకేశ్వరం గ్రామాల్లో బతుకమ్మ పాటలకు మహిళలు నృత్యం చేశారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు తర్వాత నిమజ్జనం చేశారు. సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని లింబా(కె) గ్రామంలో మహిళలు బతుకమ్మలను అందంగా అలంకరించి అందులో గౌరమ్మ నుంచి ఆడిపాడారు. సర్పంచ్ మోరె ఆనందరావు పటేల్, ఎంపీటీసీ సునంద గిరీష్‌కుమార్, ఆత్మ మాజీ చైర్మన్ సవ్వి అశోక్‌రెడ్డి, ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి, వీడీసీ చైర్మన్ ఆనంద్‌రావు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

- పార్టీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

సోన్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆపార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లోకల్‌వెల్మల్ సర్పంచ్ వంజరి కవిత, ఉప సర్పంచ్ నవీన్, పాలకవర్గ సభ్యులు, 300 మంది గ్రామస్తులు శనివారం బీజేపీలో చేరారు. గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోన్ మండల మాజీ ఎంపీటీసీ జక్క రాజేశ్వర్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర పథకాలకు, ప్రధాని మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు పలువురు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రావుల రాంనాథ్, రాచకొండ సాగర్, సరికెల గంగన్న మార గంగారెడ్డి, హరీశ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయాన్ని ఆ పార్టీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి భార్య కవిత నాయకులతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు పాక్‌పట్ల, జాఫ్రపూర్, సాకేర, సిద్దులకుంట గ్రామాల్లో దుర్గామాతకు పూజలు నిర్వహించారు. పాక్‌పట్లలో స్వాములు కవితను సన్మానించారు.



సోన్: పార్టీలో చేరిన నాయకులతో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన పార్టీల నాయకులు శనివారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లక్ష్మణచాంద సర్పంచ్ ముత్యంరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు రాంరెడ్డి, రాజేశ్వర్, ఆనంద్, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని మంజులాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు గొండ రాజన్న, ఎలిశెట్టి రాజన్న, రాజన్న, దిలావర్‌పూర్ మండలం లోలం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువకులు బీజేపీలో చేరారు. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారికి కండువా కప్పారు.

'జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలి'

కడెం: అసెంబ్లీ ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని ఎమ్మెల్సీ దండె విఠల్ కోరారు. మండలంలోని అంబారిపేట్ గ్రామంలో శనివారం దుర్గామాతను దర్శించుకున్నారు. అంతకు ముందు బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఇందులో సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ కట్ల సింధూజ, సాగర్, లచ్చన్న, తదితరులు ఉన్నారు.



దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ విఠల్

బూత్ కమిటీ ఎన్నిక

సారంగపూర్: మండలంలోని ధని గ్రామంలో బూత్‌స్థాయి కమిటీని శనివారం ఎన్నుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కరిపె విలాస్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలు, పార్టీ నాయకులు పనిచేసేలా ప్రణాళిక రూపొందించామని అన్నారు. ఇందుకు అనుగుణంగానే పార్టీ ముఖ్యనాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టాలని సూచించారు. నాయకులు శ్రావణ్‌కుమార్, చెన్ను రాజేశ్వర్, బడి పోతన్న, సామల వీరయ్య, రాంశంకర్‌రెడ్డి, మధు తదితరులు ఉన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

ఖానాపూర్: విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని ఖానాపూర్ సీఐ డి.మోహన్ అన్నారు. పట్టణంలోని ఖానాపూర్ సర్కిల్ కార్యాలయం వద్ద శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఖానాపూర్ సర్కిల్ పరిధిలో జరిగిన నక్సలైట్ల కాల్పుల్లో 19 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. వీరమరణం పొందిన అమరుల ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా అమరుల స్తూపం వద్ద ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సైలు జి.లింబాద్రి, రజనీకాంత్, ప్రభాకర్, రాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎల్.శ్రీను, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పోలీసు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు.



అమరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న పోలీసులు

బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

భైంసా: బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని బాసర మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కోర్వశ్యామ్ ఓటర్లను కోరారు. మండలంలోని సావర్గాం, సాలాపూర్, కౌట గ్రామాల్లో శనివారం పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి విఠల్‌రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, నాయకులు జ్ఞానిపటేల్, నూకం రామారావు తదితరులు పాల్గొన్నారు.



సావర్గాం ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

అమ్మవారికి సారె సమర్పణ

ఖానాపూర్: పట్టణంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో పద్మావతి అమ్మవారికి శివాజీనగర్ వనితాశక్తి ఆధ్వర్యంలో శనివారం ఒడి బియ్యం తోపాటు సారెను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'మన అమ్మకు మనసారా మన సారే'కార్యక్రమంలో భాగంగా సారె సమర్పించినట్లు తెలిపారు. అర్చకులు నర్సింహమూర్తి, పద్మజ, సాయికృప, పద్మ, శ్రీలత, సుజాత, శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.



పూజలు చేస్తున్న మహిళలు

కాంగ్రెస్‌ను ఆదరించండి



ఆకోండపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దస్తురాబాద్: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించాలని మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్ కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై మండలంలోని ఆకోండపేట గ్రామంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన హామీలు అమలు చేస్తుందన్నారు. నాయకులు కమేర శంకర్‌లింగం, హనుమంతు, లక్ష్మీరాజం, శ్రీనివాస్, బుచ్చన్న, దేవిదాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

తానూరు: కాంగ్రెస్ ముథోల్ ఎమ్మెల్యే టికెట్‌ను అధిష్టానం తనకే ఇస్తోందని పార్టీ నాయకుడు విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని హిప్నెల్లి, హిప్నెలితండా, కళ్యాణి, తొండాల గ్రామాల్లో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణలో అధికారంలో వచ్చాక అమలు చేస్తామన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
90106 10882
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముథోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899